కథానాయకుడు

యస్వీ జోగారావు

1

'ఆడదాన్ని నమ్మరాదు' అన్నాడు పశుపతి అతిగంభీరంగా శాసనాన్ని తాజాగా కనిపెట్టినట్టు. వెంటనే ఆ సూత్రానికి వ్యాఖ్యానంకూడా ప్రారంభించాడు. ప్రచండమైన ఆవేశంతో వాదించుకుపోతున్నాడు. నిజానికి అతనితో ఎవరూ వాదించడం లేదప్పుడు. ఆవేళ అక్కడున్న వాళ్ళందరూ అతనిచ్చిన కాఫీ టిఫిన్ సేవించినవారగుటంబట్టి విధిలేక మాటామాటపడి వినుచున్నవారు. అంతే. ఆ ధోరణి అలా పోతున్నది. పురాణాల్లోంచి, చరిత్రలోంచి వరసగా నిదర్శనాలు నిరూపిస్తూ ఆడదాన్ని నమ్మి చెడిన జనాభా లెక్కలు గుణించుకుంటూ పోతోంది ధోరణి. ధను తెగరగొట్టేస్తున్నాడు. ముందుగా తాను పెట్టిన ఫలహారాలవల్ల మరి వాళ్ళకి రాత్రిభోజనం అవసరం వుండదని గ్రహించినవాడవటంవల్ల కూడా అలా చెప్పుకు పోతున్నాడు పశుపతి.

జామురాత్రి గడిచింది. వెంకట్రావు మరి వుండబట్టలేక 'పశుపతిగారూ! రేపు ఆదివారం మన క్లబ్బులో ప్రత్యేకం ఈ విషయమై మీ ఉపన్యాసమొకటి ఏర్పాటు చేయిస్తాం. ఆవేళ సావకాశంగా సవిస్తరంగా యథేచ్ఛగా మాట్లాడుదురు గాని' అన్నాడు.

'మన క్లబ్బులో గాదు మాట్లాడితే మహిళామండలి సభలో మాట్లాడాలి' అన్నారు పశుపతిగారు.

'సరేలే. ఆ మండలి కార్యదర్శిని మన వెంకటసుబ్బయ్య భార్యేకదూ! వాడిచేత సిఫారసు చెయిస్తా' అన్నాడు చలమయ్య.

'ఛాఛా! ఆవిడ అతగాణ్ణిప్పుడు ఏలుకోడం మానేసిందని విన్నాను. మధ్య వాడి సిఫారసేమిటి నాకు!' అన్నాడు పశుపతి.

'పోనీలెండి మహిళామండలి మైకిస్తు మిస్టర్ శంగోలం లేడూ. వాడితో చెపితే పని జరుగుతుందిలెండి. ఇంతకీ ఆ విషయం మా కొదిలేద్దురూ' అన్నాడు సదాశివం.

పశుపతి ధీమాగా మందహాసం చేశాడు.

'మరి సెలవిప్పించండి మాకు' అన్నాడు రాజారావు కుర్చీలోంచి లేచిపోయి.

అందరూ 'సెలవు! సెలవు!' అని అతని సెలవు తీసుకోకుండానే లేచి వెళ్ళిపోతున్నారు.

చలమయ్య గేటుదాకా సాగనంపడానికి వెళ్ళేడు. ఆ తోవలో—

'ఏమిటండీ మరీ ఆవేశపడిపోతున్నాడు మనిషి! ఏదో కొంత అనుభవశాలిలా కూడా వున్నాడు పాపం!' అన్నాడు రాజారావు పశుపతికి అంతరంగికుడైన చలమయ్యతో.

చలమయ్య జవాబేమీ యివ్వలేదు.

'ఆ ఆవేశం చూస్తే నాకేమనిపిస్తుందంటే ఆయన సతీమణే ఎవడితోనో...' అని సదాశివం అనబోతూవుంటే

'తప్పు తప్పు ఆయనభార్య యింట్లోనే వుందిరా! ఆవిడ చేసినవే ఆ టిఫిన్లన్నీను' అన్నాడు చలమయ్య.

'అచ్చే యిప్పటి మాటకాదు. ఎప్పుడో చిన్నగా పీకొరు చేసివుంటుంది. అది పశుపతికిటీవల తెలిసుంటుం' దన్నాడు సదాశివం.

'అదేమిట్రా అలా ఆడిపోసుకుంటారు! ఎవళ్లో మీలాంటి వెర్రివాళ్లు ఆవిడకి ప్రణయలేఖలంటూ ఏవేవో వ్రాస్తారు. ఆవిడకొంత బియ్యటానికి. అవిచూసి శివమెత్తిపోతాడు పశుపతి. ఉత్త పుణ్యానికావిడ్ని అనుమానిస్తాడు. చావబాదుతాడు. ఎన్నడూ పశ్చాత్తాప మెరగని మగధీరుడాయన!' అన్నాడు చలమయ్య.

'నిజమైన అంతరంగికుడివంటే నువ్వేనోయ్!' అని యేదో అనబోయాడు సదాశివం.

చలమయ్య వెంటనే అందుకుని 'ఏమిటోయ్ నాకే పెడుతున్నావే పేటకో' అన్నాడు.

'పాపం పశుపతి మాత్రం ఏకపత్నీవ్రతుడే అనుకుంటూను' అన్నాడు వెంకట్రావు చలమయ్య కళ్ళలోకి చూస్తూ.

'అవకాశం దొరకని దౌర్భాగ్యులందరూ ఏకపత్నీవ్రతులే! ప్రణయమైనా, పాతివ్రత్యమైనా, వేశ్యాత్వమైనా ఆడవాళ్ళకే చెల్లింది. వ్యభిచరిస్తూ ఏకపత్నీవ్రతాన్ని అభినయించడం, పాతివ్రత్యంగురించి ఉపన్యాసాలివ్వడం పురుషులికి పరిపాటి అయిపోయింది. మరి ఆడదాన్ని నమ్మకూడదంటాడుకదా పశుపతి అంత నమ్మకూడనిపనేంచెయ్యగలదు ఆడది? పరపురుషుడి సంపర్కమేగా ఆయన ఉద్దేశించింది. మరి నమ్మకం విషయంలో ఆడదాన్నే దుయ్యబడతాడుగాని ఆ పురుషుడి ఊసెత్తడేం ఈ పురుషుడు?' అన్నాడు రాజారావు ఒక్క విసిరి.

చలమయ్య నిశ్చలమైన చూపులో ఒక మందహాసరేఖ తళుక్కుమంది.

'సదాశివం! కథావస్తువుకి జల్దీకో!' అని సన్నగా హెచ్చరించాడు రాజారావు.

చలమయ్య గేటు తలుపు వేసుకుని లోపలికిపోయాడు. అతనక్కడే వుంటుంటాడు. అతను పశుపతిగారికీ, ఆయన భార్యకూ కావలసిన బంధువు. అతన్ని పశుపతి తండ్రే పెంచాడు. పశుపతిగారి వ్యవహారాలన్నీ చలమయ్యే చూస్తూ వుంటాడు.

2

జాము రాత్రి గడచిన తరవాత ఇంటికి చేరిన సదాశివం దగ్గరికి తెల్లవారేసరికల్లా టెలిగ్రాంలా శోకవార్త వచ్చిపడింది.

ఇంకా ఆరుగంటలు కానేలేదు. అప్పుడే చిన్న ఊరేమో ఊరు ఊరంతా గుప్పుకోలుగా ఒకటే పుకారు—వసుమతి లేచిపోయిందంటే లేచిపోయిందన్నారు.

'ఎంత ఘోరం! విడ్డూరం! అరి దీనింటా బట్టాను!' అనే మాటలు వినిపిస్తున్నాయి నీలాంటి రేవులో.

PAKCO పాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును



* బాస్క్-ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు

మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు :

Grams : "LAMP" K. S. SHIVJI & CO., (Estd 1903)

Phone 3617 పోస్టు బాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1.

కథానాయకుడు

'ఈవిడ ఎప్పుడో ఏదో ఒక అఘాయిత్యం చేస్తుందని ఎప్పుడో అనుకున్నమాటే. అయినా ఈ రావణాసురుడితో ఎవర్తి కాపురం చేస్తుదిలే! రోజూ అదే బాదటం మా గొడ్డుని బాదినట్టు!' అని యిలా రచ్చసావిడినుండి సరాసరి సంతమెట్టదాకా పశుపతి ప్రశంసలే.

'అన్నట్టు ఈ చలమయ్య ఏమయ్యాడు చెప్మా!' అని ఎవరో అడుగుతున్న గుసగుసలు విని సత్రంలో ఒక సాధువు 'సిద్ధి పొందుంటాడు మహానుభావుడు!' అని గొణుక్కున్నాడు చిలుంగొట్టాం ఒక్కదమ్ములాగి పొగ వదుల్తూ.

పశుపతి చిందులు తొక్కుతున్నాడు. చిర్రుబుర్రు లాడుతున్నాడు. కోరాలా మిరియాలా నూరుతున్నాడు. విషాదాంత నాటకంలో చివరి సీనులో హీరోలాగ వ్యాకతాలు పతిస్తున్నాడు.

మధ్యాహ్నం మహిళామండలి కార్యదర్శిని వచ్చింది. పశుపతిగారింటికి మరి పరామర్శ చెయ్యడానికో! ఉపన్యాసానికి కాహ్వానించడానికో!

ఆడపురుగును చూస్తే హతమార్చి పెట్టున్నాడు పశుపతి ఆవేళప్పుడు. గేటులోంచి వస్తున్నావిడను చూసి మేడ కిటికీలోంచే 'ఎవరునువ్వు?' అని గ్రుడ్లురిమి గద్దించాడు.

ఆవిడ పైకిచూసి 'నేను ... నేను ... మిసెస్ వెంకటసుబ్బయ్యని' అంది.

'ఆఁ!' అని గాండ్రించి ఝామ్మని మెట్లు దిగుతున్నాడు పశుపతి ఉండొస్తున్నా నీపని చెప్తా నన్నట్టుగా.

ఆవిడ హడలెత్తి వెనుదిరిగిపోయింది.

'ఒసేయ్ వెంకటసుబ్బయ్యా!' అని ఓండ్రపెట్టేడు పశుపతి.

మత్తేభగామిని భామిని కురంగయానయై గేటుదాటిపోయింది.

ఈమె యింకా తన్ను మిసెస్ వెంకటసుబ్బయ్యనని యెందుకు చెప్పుకుంటుందా అని విస్తుపోయి ఆలోచిస్తున్నాడు పశుపతి. మళ్లా 'ఓహో యీవిడ మహిళామండలి కార్యదర్శినికదూ' అని మనస్సులో సమాధానపరుచుకుని వెంకటసుబ్బయ్యను తలుచుకొని సానుభూతితో ఒక్క వేడినిట్టూర్పు విడిచాడు.

కాస్సేపటికి గేటులోపలికి మరో వ్యక్తి ప్రవేశించాడు.

'ఎవర్రా నువ్వు?' అన్నాడు పశుపతి.

'నేన్సార్ పోస్టుమేన్ చలమయ్యని'

'ఓ వాడూ నువ్వూ ఉరెట్టుకోండి'—

ఇతని కేదో మతి చలించినట్లుందనుకుని టపా అక్కడ పారేసి పోయేడు పోస్టుమేన్

3

ఆ సాయంకాలం—

'వసుమతి లేచిపోయింది! చలమయ్య గాడితో లేచిపోయింది!' అని కథ మొదలెట్టేడు సదాశివం.

'ఏమిట్రా నాన్నా వ్రాస్తున్నావు కథేనా?' అంటూ వచ్చాడు రాజారావు.

'ఇప్పుడే మొదలు పెట్టేనురా'

'ఏమిటీ! ఇంతవరకూ ఓపిక పట్టేవ్రా! అసలు కథ అప్పుడే మంచి పట్టులోకి వచ్చేసే ఇంకా యిప్పుడే మొదలెట్టడ మేమిట్రా?'

'వెధవ!'

'ఎవడిమీదికిరోయ్ ఈ ప్రయోగం! నీ కథలో మాటా? వసుమతి పోర్షనా? నీ స్వగతమా? ఇంతకీ ఎలా మొదలెట్టావో చెప్పు చూదాం'

'వసుమతి లేచిపోయింది'-అతి వాస్తవికంగా మొదలెట్టేశానులే.'

'అబ్బే అతివాస్తవికంగానే! సరిలే ఎవడితో లేచిపోయిందంటావు?"

'సంగనా-ఇలా మాట్లాడకు మరి చలమయ్యగాడితో లేచిపోయిందని రాశేశాన్లే అప్పుడే'

'అబ్బా! అబ్బా! పోనీగాని 'గాడు' అన్నమాటెందుకూ అక్కడ? వాడిమీదెందుకూ నీకంత అక్కసు? సరే ఎవడితో లేచిపోతే నేం! లేచిపోయిందని రాసేశావుగా కాని బ్రదర్ ఆసంగతి నీకెలా తెలిసింది?'

'కళ్లారా చూసినవాళ్లు నోరారా చెబితే చెవులారా విని...'

'మనసారా కసిదీరా రాస్తున్నా వంటావు, సరే అవిడ ఎందుకు లేచి పోయిందంటావు?'

'పశుపతంటే యిష్టంలేక'

'అయితే చలమయ్యతోటే ఎందుకు లేచి పోవాలి?'

'వాడంటే లోకు!'

'అయితే ఒకలాగు మొదలెట్టకూడదూ కథ_'వసుమతి లేచిపోయింది పాపం' సదాశివంతో కాదు చలమయ్యతో లేచిపోయింది! అని_

'మధ్య నా తోసెందుకురా!'

'అతి వాస్తవికతరా బ్రదర్!'

'ఒక కాస్సేపు నువ్వూరుకో'

'అయితే సరే కథ నడుపు'

'ఇద్దరూ మద్రాసుపోయారు వుడ్‌లాండ్స్‌లో దిగేరు.'

'నీకేం తెలుసు అలా జరిగిందని?

'ఇంతవరకూ జరిగింది యథార్థం. ఆపైది కథార్థం. జరిగినదాన్ని బట్టి జరగదగిన దాన్ని ఊహించటమే మా కథకుల పరమార్థం.'

'బాగానేవుంది కాని ప్రస్తుతం ఈ కథలో నీ స్వార్థాని కెంత డిస్కౌంటు చూపిస్తావు మరి?'

'ఇందులో నా స్వార్థమేముంది?'

'వసుమతి నీతో లేచి వచ్చేసుంటే ఈకథ రాయవు అవునా?

'మధ్య నాతోనా? నాకేం సంబంధం?'

'అబ్బే నీకు సంబంధం వుందనికాదోయ్. అసలు వుండడాని కవకాశం లేకుండా పోయిందనిగాని, అమధ్య మతిపోయి వసుమతి మీద ప్రణయగీతం వ్రాసినవాడి విప్పుడు సుమతీశతకకర్తలా మాట్లాడతా వేమిటంట? పోన్లే ముందు నీకథ కానీ'

'మధ్య పానకంలో పుడకలా నువ్వొచ్చి నా కథా ప్రణాళికంతా తారుమారు చేసేశావు.'

'పోనీ నేరుగా చెప్పేయ్యనా నేను నీ అనంతర కథాసంవిధానం ఏమిటో!'

'చెప్పు చూద్దాం!'

ఇవి తెలుసుకొని మీరు సుఖపడండి.



సంసార జీవితం అనుభవించుచు కూడ, ఆపరేషను మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి ప్రపంచంలో వివిధ దేశాలలో గల ప్రముఖ డాక్టర్లు, నవీనముగా కనుగొన్న, 21 మార్గాలు 'సంతానము' అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భం రాకుండా చేసే మార్గాలు, అసలు సంతానమే లేనివారికి అందుకు కారణాలు, కలిగేమార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చు లేకుండా పెంచే మార్గాలు. అవసరమైనచోట్ల బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఎ. వారు 'సంతానం' అనే పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వ గ్రంథం వెల రు. 8.50 పోస్టుఖర్చులు ఉచితం. మీరు చదివి తీరవలసిన పుస్తకం ఇది క్రిందిచోటనే దొరుకును. మూర్తి & వినాయకం 88, పీటర్సురోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాస్తే మీకు కూడ ఒక పుస్తకం వెంటనే పోస్టుద్వారా పంపబడును.

SWASTIK

★ కథానాయకుడు ★

‘ఏముంది వారం పదిరోజులు గడిచాక ఆ బలమయ్య వసుమతి దగ్గరున్న డబ్బూ దస్కం తీసుకుని దగా చేసి ఆమె నా హోటల్లో విడిచేసి ఎక్కడికో వుడాయించేశాడంటావు.’

“అదేకాదు. వసుమతి బలమయ్యను దగా చేసి ఇంకెవడో సినీమాల్లో చేర్పిస్తానని ఆశ చూపిస్తే వాడితో లేచిపోయిందంటాను.’

“ఆతరవాత ఆవిడ ప్రసిద్ధ సినీతార అయిపోయి ఆ రెండోవాడినికూడా ద్రోహం చేసిందంటావు.”

“కాదు వాళ్ళిద్దరూ చిలకాగోరింకల్లా వున్నారంటాను.”

‘సరే కథ కంచికి వెళిపోతుంది. కాదు యింటికి తిరిగొచ్చేస్తుంది పత్రికాలయం నుంచి. చప్పగా చచ్చుగా నజ్జుగావుందికథ.’

‘కాగా తరవాతి సన్నివేశం ఎలా బనాయిస్తానో చూడు!’

‘పశుపతి నావా పడేశాడంటావు.’

“అదికాదు ఆవిడ సినీమాల్లో వరసగా పదిసార్లు పతివ్రత వేషం వేసిందంటాను. దాంతో పశ్చాత్తాపం కలిగి యింటికి వచ్చేసిందంటాను. సరిగ్గా ఆవేళకి పశుపతి చచ్చిపోయాడంటాను. కథ క్లయిమాక్సుకి పోతుంది. ఇప్పుడెలాగుందంటావు?”

“ఏడిసినట్టుంది నీ అతివాస్తవికదృష్టి! సినీమాల్లో వేషాలు వేసినంతమాత్రాన్న మారిపోతారూ మనుషులు! వందసార్లు పతివ్రతల వేషాలువేసి తమ వేశ్యాధర్మం పరమపవిత్రంగా సంరక్షించుకుంటూ వున్నవాళ్ళు బోలెడుమంది వున్నారు. అసలన్నిసార్లా వేషం వేసేసరికి వాళ్ళకా పాతివ్రత్యంమీద వైముఖ్యంగూడా పుడుతుందట! ఒకవేళ అంత పశ్చాత్తాపమే కలిగితే ఆడది ఆత్మహత్యయినా చేసుకుంటుందిగాని మళ్ళా ఆ గడప తొక్కదు. మహాఅయితే మొగుడికో క్షమాపణ వుత్తరంముక్క రాసి పారేస్తుంది.’

“అయితే మరెలా తగలెట్టమంటావు కథని?”

‘అలా దారికిరా. కాస్సేపు నీ అతివాస్తవికదృష్టి వదలావుంచు. కాస్త వోపికపట్టు. ఏదో కాస్త జరిగిందనగానే కలం ఝుళిపించకు. కాస్త నిదానించు. ఒక్క సన్నివేశంలో భిన్న ప్రవృత్తులు ప్రదర్శించిన ఏ ఒక్కపాత్రతోనూ నీకు సానుభూతి లేకపోయె. నీ మనస్సులో వున్న స్వార్థానికి సంచలనం కల్గగానే కలం దూశావు. నీదే గాని అంత వాస్తవికదృష్టిఅయితే సామాన్య మానవతాధర్మానికి ఒక వ్యక్తివల్లగాని పరిస్థితివల్లగాని మరేకారణంవల్లగాని అపచారం కలిగినప్పుడే కలం దుయ్యి. అప్పుడూ దుర్వ్యవయ ద్వేషమేగాని వ్యక్తిద్వేషం పనికిరాదు. పోనీ ప్రకృతం ఏదో కథ చేశేవు. గాని అపురూకైనా కాస్త లఘువూ బిగువూ వుంటే వ్యక్తినిష్ఠమైన నత్వం మాటెల్లావున్నా సాహిత్యదృష్ట్యా అయినా కొంత శిల్పసిద్ధి కలిగివుండేది. అది లేదు నీ ప్రణాళికలో.”

“సరే ఆ మానవతాధర్మమో, శిల్పదృష్టో ఏదో వాటిసంగతి త్వరగా ఏడు. ఇక్కడ నాకథ పరిస్థితేకాదు నా పరిస్థితికూడా సస్పెన్సులో పడ్డాది!”

“ఇప్పుడు టైమెంతయింది?”

“అయిదూనలభై.”

‘పొద్దున్న ఎన్నింటికి తెలిసింది వార్త నీకు?

‘సుమారు ఆరుగంటలకి,’

‘సరే నువ్వు వొంటిమీద కాసిన్ని నీళ్లు పోసుకునిరా చెప్తాను.’

‘నేనిప్పుడు స్నానం చెయ్యను.’

‘వేసంకాలం సాయంత్రం స్నానం చెయ్యడం మంచిదేగా?’

‘మంచిదేకాని నేను చెయ్యనంటే మధ్య నీకెందుకూ?’

మీ బిడ్డలు కోరేది

స్పెన్సర్స్

గ్రైప్ సిరప్

ఇది అన్ని రకములైన పసిబిడ్డల ఉదరవ్యాధులకు ప్రశస్తమైనది.

ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

స్వతంత్ర ఏజెన్సీస్,

బొడ్డపాటివారి వీధి,

గాంధీనగరం, ... విజయవాడ-2.



'చెయ్యమని మా అజ్ఞ. నువ్విప్పుడు నా కథలో పాత్రవి. నేనెలా చెబితే అలా నడవాల్సిందే నువ్వు'—

సదాశివం వళ్ళేడు.

పావుగంటలో స్నానంచేసి వచ్చాడు. తన గదిలోకి వెళ్ళి తల దువ్వుకుందామని అద్దంముందు నుంచున్నాడు. అందులో చలమయ్య మొహం కనబడుతోంది! ఉలిక్కిపడ్డాడు సదాశివం. వెనక్కి తిరిగిచూస్తే చలమయ్య! స్తబ్ధుగా ఒక కుర్చీ మీద కూచున్నాడు. రాజారావు లేడు! నిర్ఘాంతపోయాడు సదాశివం.

'ఏంరా చలమయ్యా! ఎలా వచ్చావిక్కడికి?' అన్నాడు సదాశివం.

ఉలకడు పలకడు చలమయ్య.

ఇదేదో రాజారావు చేసిన తమాషా అని అనుకోడంవల్ల సదాశివం భయపడలేదు.

'ఒరేయ్ చలమయ్యా నోరు విప్పుతావా? విప్పవా?'

'—'

'ఒరేయ్ నిన్నే. నువ్విప్పుడెవరో తెలుసా. నా కథలోని పాత్రవి!'

'—'

'విలన్‌వి!'

'—'

'పోనీలేరా బాబూ నువ్వే హీరోవి!'

అప్పటికీ పెదవి మెదపలేదు చలమయ్య. ఇంతట్లో రాజారావు వచ్చాడు. పగలబడి నవ్వుతున్నాడు—

'ఒరేయ్ సదాశివం! నీ కథాశివం వల్లకాటికి చేరింది. ఇప్పుడే పోస్టుచేసి వస్తున్నా. చూశావా పాపం వసుమతి చలమయ్యను వుడ్‌లాండ్స్‌లో వదిలేసిపోయింది! చలమయ్య మదరాసునుంచి తిరుగు టపాలో వచ్చేశాడు!'

సదాశివానికేమీ అంతుపట్టకుండా వుంది.

4

ముందురోజు పశుపతికి జన్మదినం గాని వసుమతి జన్మకది చరమదినం కావలసింది. ఆవేళ రాత్రి పార్టీ అయాక అందరూ వెళ్ళిపోయాక పశుపతి గదిలో వసుమతి ఆవేళే వచ్చిన క్లబ్బు మెంబర్ల గ్రూపు ఫొటోగ్రాఫు చూసి అందులో రాజారావునే వ్రేలుపెట్టి చూపిస్తూ 'మీఅందరిలోనూ ఈయనమాత్రం మాంచి రీవిగా చక్కగా పడ్డారండీ!' అంది. అంతే. రాత్రంతా పెద్ద రంధి అయిపోయింది. పశుపతి ఆమెను చావబాదేడు, చితగ్గొట్టేడు, కుళ్ళబొడిచాడు. బాదబాది అలిసి నిద్రపోయాడు మహానుభావుడు. ఆమెకి పాపం నిద్దరేలా పడుతుంది! కీలుకీలునా రక్తం కగుములుగట్టి ఒళ్ళంతా సలపరిస్తోంది. ఆ సలుపులు భరించలేక పెరట్లో బావిదగ్గరికి పరిగెత్తింది. ఆమె బావిలో దూకబోతూవుంటే వసారాలో పడుకుని ఇదంతా గమనిస్తూవున్న చలమయ్య దూకెళ్ళి ఆమె రెక్క పట్టుకున్నాడు. ఆమె 'ఈ రాక్షసుడి యింట్లో ఇంక ఒక క్షణం వుండ'నని, తన్ను చావనిమ్మని చలమయ్యని బతిమాలుకుంది, పాపం. చలమయ్య నిలువెత్తున నీరైపోయి వెంటనే ఆ రాత్రికిరాత్రి రాజారావు వెంకట్రావుల లాడ్జికి ఆమెను కూడా తీసుకుపోయి సంగతంతా చెప్పేడు. రాజారావు వెంకట్రావుని ఆమెను పుట్టింట దిగవిడిచిరమ్మని తెల్లవారుజామున రైల్లో ఇద్దరిని పంపించాడు. చలమయ్య స్టేషనుకి వెళ్ళి సాగనంపి వచ్చాడు. చలమయ్యను అందాకా తన లాడ్జిలోనే వుండమని బలవంతం చేశాడు రాజారావు ఉన్నాడు చలమయ్య.

*　　*　　*

సంగతంతా తెలుసుకున్నాడు పాపం సదాశివం.

'వసుమతి నిజంగా ఎవడితోనో లేచిపోయినా బాగుండు!' నన్నాడు.

మందహాసం చేశాడు రాజారావు. చలమయ్య గిటో.

సదాశివం మళ్ళా 'పదండి వెళ్ళి పశుపతిని చితకబొాదుదాం!' అన్నాడావేశంతో.

'డామిట్! ఇప్పటికే ఒక వాస్తవిక మైన నీ కథ అడ్డంగా తిరిగింది. ఈ వాస్తవిక సన్నివేశాన్ని గూడా మరీ అడ్డంగా తిరిగిపోనివ్వకు. కథానాయకుడు పశుపతి!' అని హెచ్చరించాడు రాజారావు నవ్వుతూ.